# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 08 జులై , 2026 | పేజీలు : 07




## కళాశాలల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

2




## సిబ్బంది మానవతాదృక్పథంతో వ్యవహరించాలి

### ఎస్‌పి కె.నరసింహ

**ప్రజాపక్షం/సూర్యాపేట :** సైబర్ నేరాల బారినపడి పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితుల పట్ల సిబ్బంది మానవతా దృక్పథంతో వ్యవహరించాలని జిల్లా ఎస్‌పి కె.నరసింహ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ వారియర్ పోలీస్ సిబ్బందికి సైబర్ క్రైమ్ వర్టికల్ ట్రైనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులు ఆర్థికంగా నష్టపోయిన డబ్బును ప్రణాళికబద్ధంగా వ్యవహరించి, వీలైనంత త్వరగా తిరిగి వారికి అందేలా కృషి చేయాలన్నారు. జిల్లా సైబర్ సెక్యూరిటి సెల్ సిబ్బందితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, సాంకేతికత సహాయంతో సైబర్ మోసగాళ్లను గుర్తిం చి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శిక్షణలో భాగం గా ముఖ్యమైన సాంకేతిక అంశాలపై, జాతీయస్థాయి యాప్ అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 జాతీయ హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి రవీందర్ రెడ్డి, సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మి నారాయణ, టీం ఆర్ఎస్ఐ రాజశేఖర్, సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.



## జాడ లేని చినుకు..

# రైతుకు లేదు కంటిమీద కునుకు!

### జులై వచ్చినా జాడ లేని చినుకులు..

### కార్తెల బలం పోతుందని రైతుల్లో ఆందోళన...

### ఖరీఫ్ పంటపై ప్రతికూల ప్రభావం...

**ప్రజాపక్షం/హాలియా :** ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మాసం గడుస్తున్న ఇప్పటివరకు పెద్ద ఎత్తున చినుకు కురవకపోవడంతో రైతుల్లో పంట సాగుపై ఆందోళన నెలకొంది. గత ఏడాది జులై చివరి నాటికి డ్యాముల్లో వరద నీరు వచ్చి చేరింది. కానీ ఈ ఖరీఫ్ లో ఇప్పటివరకు పెద్ద వర్షం ఏది పడకపోవడంతో సాగుపై సందిగ్ధత నెలకొంది. సాగరాయకట్టులో రైతులు దుక్కులు సిద్ధం చేసుకుని నారుమల్లు పోసేందుకు ఎదురుచూస్తున్నారు. అయితే ఆల్మట్టి డ్యామ్ లో కూడా వరద నీరు రాకపోవడంతో రైతుల్లో కలవరం మొదలైంది. ఖరీఫ్ పంట సాగుకు తరువాయి 2లో



## 'సర్'ని సమర్థవంతంగా అమలు చేయాలి

2

## అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు



6

## ఓటు ఉంటేనే ప్రభుత్వ పథకాలు

### ప్రతి ఓటును కాపాడుకోవడం కాంగ్రెస్ పార్టీ బిఎల్‌ఏ బాధ్యత

### ఎమ్మెల్యే బాలునాయక్



2

## ప్రతి గ్రామం ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చెందాలి



6

# 'సర్'ని సమర్థవంతంగా అమలు చేయాలి

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడమే లక్ష్యంగా మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి అధ్యక్షతన హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు మంగళవారం తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, బిఎల్‌వోలు, వార్డు అధికారులు, మెప్మా సిబ్బందితో కలిసి మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ సర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, అధికారులకు సూచించారు. ప్రతి అర్హులైన ఓటరికి అవసరమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, ఓటర్ జాబితాలో పేర్ల నమోదు, మార్పులు తొలగింపులు వంటి ప్రక్రియలను నిర్ణిత గడువులోగా పూర్తి చేయాలని కోరారు. బూత్ స్థాయిలో క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలనన నిర్వహించి, ప్రతి దరఖాస్తును నిబంధనల మేరకు పరిశీలించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అవగాహన కల్పిస్తూ సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, తహసిల్దార్ సురిగి సైదులు, వార్డు అధికారులు, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

# ఓటు ఉంటేనే ప్రభుత్వ పథకాలు

**ప్రజాపక్షం/డిండి :** ఎస్ఐఆర్ ప్రక్రియపై డిండి మండల కేంద్రంలోని విపిఎస్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన మండల బిఎల్‌ఏలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల అవగాహన సదస్సులో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పున్న కైలాష్ నేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రతి ఒక్కరూ పూర్తిగా అర్థం చేసుకొని, అర్హులైన ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని, ఓటు లేకపోతే వ్యక్తి తన ప్రజాస్వామ్య హక్కును కోల్పోవడమే కాకుండా సమాజ అభివృద్ధిలో తన పాత్రను కూడా కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ బిఎల్‌ఏ, బూత్ స్థాయి నాయకులు తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి ఓటరు జాబితాను పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి ఓటరును కాపాడుకోవడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అవసరమైన దరఖాస్తులు, ప్రతాల సమర్పణ, అభ్యంతరాల నమోదు వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ప్రజలకు సహాయం చేయాలని, పార్టీ శ్రేణులు ప్రజలతో నిరంతరం అందుబాటులో ఉండాలని కోరారు. రానున్న ఎన్నికల దృష్టిలో ఉంచుకొని ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ఈ ఎస్ఐఆర్ కార్యక్రమంలో అత్యంత వేగవంతంగా ఓట్లను ఆన్‌లైన్ చేస్తున్న బిఎల్‌ఏలను వేదికపై ఎంఎల్‌ఏ, డిసిసి అధ్యక్షులు సన్మానించారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, వెంకటయ్యగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, ఎస్ఐఆర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ రాంసింగ్, జంగారెడ్డి, యాదగిరిరావు, లక్ష్మీ, శేఖర్‌రెడ్డి, సాయి, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, బిఎల్‌ఏలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాడ లేని చినుకు.. రైతుకు లేదు కంటిమీద కునుకు!

(మొదటి పేజీ తరువాయి)

అనుకూలమైన కార్తెల బలం వెళ్లిపోతుండడం రైతుల్లో ఆందోళన కలిగిస్తుంది. ఈ ఖరీఫ్‌లో పంట సాగుకు నీరు వస్తుందనే ఆశలు రోజు రోజుకి సన్నగిల్లుతున్నాయి. సమయానికి అనుకూలంగా వర్షాలు పడకపోతే ఈ ఖరీఫ్ హాలిడే ప్రకటించే ప్రమాదం పొంచి ఉన్నతీరు పలువురిని ఆందోళనకు గురిచేస్తుంది. అయితే ఇప్పటి వరకు భారీ వర్షాలు పడక పోవడంతో రైతులు ప్రత్యామ్నాయ సాగుపై దృష్టి సారిస్తున్నారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ అధికారులు కూడా గ్రామాలలో రైతులను ప్రత్యామ్నాయ సాగుకు ప్రోత్సహిస్తున్నారు. ఈ ఖరీఫ్ లో వర్షాలు ఆశాజనకంగా లేవనే అంశాన్ని వాతావరణ శాఖ అధికారులు, అటు వ్యవసాయ శాఖ అధికారులు పదేపదే చెబుతూ రైతులను ప్రత్యామ్నాయ సాగుకు సిద్ధం చేస్తున్నారు. అయితే ఖరీఫ్‌కు సాగునీరు రానట్లయితే లక్షల ఎకరాలు భూమి నిరుపయోగం కానుంది. దీని ప్రభావం తెలంగాణ రాష్ట్ర మొత్తం పడే ప్రభావం ఉండడం గమనించదగ్గ విషయం. రోజు ఆకాశంలో మేఘాలు వర్షపు జల్లులు కురిసేలా కనిపిస్తున్నా అవేవీ చినుకులుగా రాలకపోవడం రైతుల్ని కలవరానికి గురిచేస్తుంది. ఏదేమైనా మరో 15 రోజులపాటు వర్షాల మీదనే ఈ ఖరీఫ్ సీజన్ సాగు ఆధారపడి ఉండడంలో సందేహం లేదేమో.

# కళాశాలల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాలల ద్వారా విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించేందుకు ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ సూచించారు. మంగళవారం ఆయన జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలకు ఈ సంవత్సరం కొత్తగా వచ్చిన ప్రవేశాలు, మొత్తం విద్యార్థుల సంఖ్య, హాజరు, సౌకర్యాలు, అధ్యాపకులు, టైం, బోధన తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయా తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల చదువు సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అన్ని సబ్జెక్టులు శ్రద్ధగా చదవాలని, ఇంటర్మీడియట్ జీవితంలో ఎదిగేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఉన్నత చదువులకు ఇంటర్మీడియట్ చదువు ఒక మలుపు అని, ప్రతి సబ్జెక్టుపై ప్రత్యేక దృష్టి పెట్టి మంచి మార్కులు సాధించేలా కృషి చేయాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, ఆ లక్ష్య సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# 'సర్' నమోదులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### మున్సిపల్ కమిషనర్ శ్రీజారెడ్డి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** పట్టణ పరిధిలో కొనసాగుతున్న ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ ప్రక్రియను మున్సిపల్ అధికారులు వేగవంతం చేశారు. పట్టణంలోని సుందర్‌నగర్, ఈదులగూడ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ శ్రీజారెడ్డి మంగళవారం ఆకస్మికంగా సందర్శించి, ఎస్ఐఆర్ నమోదు విధులను ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా సుందర్‌నగర్ 58వ పోలింగ్ కేంద్రం, ఈదులగూడలోని 126, 127 నంబర్ గల పోలింగ్ స్టేషన్లలో బీఎల్ఓలు ఓటర్ల వివరాలను సేకరిస్తున్న తీరును, నమోదు ప్రక్రియ ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత లక్ష్యాల మేరకు నివేదికలు సకాలంలో ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఓటరు జాబితాల ముమ్మర సవరణ అనేది అత్యంత కీలకమైన ప్రక్రియ కావున ఇందులో పాల్గొనే మెప్మా రిసోర్స్ పర్సన్లు, బూత్ లెవెల్ అధికారులు పూర్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. క్షేత్రస్థాయిలో సమయం వృథా చేయకుండా ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల వివరాల నమోదు పనులను స్పీడ్‌గా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ విధులలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై తక్షణమే శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా పోలింగ్ బూత్‌ల వద్ద అవసరమైన వసతులు చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట మెప్మా టీఎంసీ పి.బక్కయ్య, కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎం.శ్రీనివాసు, పోలింగ్ కేంద్రాల బూత్ లెవెల్ అధికారులు బొందు పార్వతి, పద్మ, రిసోర్స్ పర్సన్ నాగమణి, వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు సిసిఎను అమలు చేయాలి

### టిఎన్‌జివోఎస్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ అయిన నేపథ్యంలో, ప్రభుత్వ ఉద్యోగులకు 13ఉన్న హెచ్ఆర్ఏను 17 కు పెంచి, సీసీఏను తక్షణమే అమలు చేయాలని కోరుతూ టిఎన్‌జివోఎస్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు పెరిగిన భత్యాలు వర్తించాలని వారు కోరారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నాగిళ్ల మురళి, జే.శేఖర్ రెడ్డి మాట్లాడుతూ నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండే ఆర్థిక ప్రయోజనాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రణదివే గోవర్ధన రెడ్డి, లక్ష్మయ్య, భాస్కర్, సత్యనారాయణ, కాశీం, సతీష్, ప్రవీణ్, రవినాయక్, శంకర్ రెడ్డి, యశ్వంత్, నంద కుమార్ పాల్గొన్నారు.



# కార్మికుల సమ్మె విరమణ

### భవన నిర్మాణ కార్మికుల కొత్త కూలీ రేట్ల ఖరారు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** కూలీ రేట్ల పెంపు కోసం జూలై 1నుంచి 7వ తేదీ వరకు నిర్వహించిన భవన నిర్మాణ కార్మికుల పని బంద్ సమ్మె సోమవారం జేపీసీ ఆధ్వర్యంలో విరమించబడింది. నల్లగొండ పట్టణంలోని లతీఫ్ దర్గా గుడి మెట్ల వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘాల జేపీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కొత్త కూలీ రేట్లను ప్రకటించి, జూలై 8 నుంచి అమల్లోకి వస్తాయని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు కెవిఎస్ రెడ్డి, సిఐటీయూ నాయకులు అవుట్ రవీందర్, ఐఎన్‌టీయూసీ నాయకులు సోలిపురం శంభిరెడ్డి జేపీసీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్ణయించిన పని సమయాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రతి కార్మికుడు లేబర్ కార్డు, యూనియన్ సభ్యత్వం తప్పనిసరిగా కలిగి ఉండాలని తీర్మానించారు. జేపీసీ నిర్ణయం మేరకు మంచి పనితీరు కలిగిన మేస్త్రికి రోజుకు రూ.1,300, పారామనిషికి రూ.900, మహిళా కార్మికులకు రూ.800 కూలీగా నిర్ణయించారు. ఈ రేట్లు రెండేళ్లపాటు అమల్లో ఉంటాయని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ప్రైవేట్ బీమా కంపెనీలకు అప్పగించకుండా వెల్ఫేర్ బోర్డు ద్వారానే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు గుండె రవి, రేవల్లి యాదయ్య, పిల్లి భాస్కర్, పోతేపాక వెంకన్న, జడల సత్యనారాయణ,మన్యం శ్రీను, శీలం శ్రీను, పొడపంగి నాగేష్, పెరిక వెంకన్న, ఐఎన్‌టీయూసీ పోతిపాక సహదేవులు, ఎస్‌కే గౌస్, శోభన్‌బాబు, కిరణ్, సీఐటీయూ నాయకులు పోలె సత్యనారాయణ, సాగర్ల మల్లయ్య, జేరిపోతుల యాదయ్య, తాలూకా ఎంకన్న, కట్ట భాస్కర్, పెసరగాల నర్సిరెడ్డి, ఆర్. శ్రీనివాస్, పి. లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్య రక్షణకు చర్యలు



**ప్రజాపక్షం/నాంపల్లి :** విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని గ్రామ సర్పంచ్ నక్క చంద్రశేఖర్ తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి పాఠశాల ఆవరణలో పారిశుద్ధ్య, పరిశుభ్రత పనులు ముమ్మరంగా చేశారు. పిచ్చి మొక్కలను తొలగించి, కోతులు, పందుల బెడద లేకుండా తగు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బుర్రి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు మెంబర్ల ఫోరం మండల అధ్యక్షుడిగా ధూపాటి విక్రమ్



**ప్రజాపక్షం/వేములపల్లి :** వార్డు మెంబర్ల ఫోరం మండల అధ్యక్షుడిగా ధూపాటి విక్రమ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ నారబత్తుల అనంత చారి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధ్యక్షుడు విక్రమ్ మాట్లాడుతూ వార్డు మెంబర్ల సమస్యల పరిష్కారం కోసం, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామపంచాయతీల వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



## ఎన్యూమరేషన్ ఫారాలను తప్పులు లేకుండా నింపాలి

### ప్రజలు బిఎల్‌ఓకు సహకరించాలి : కౌన్సిలర్ సామ సుజాతయాదవరెడ్డి

**ప్రజాపక్షం/చండూరు :** ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా బిఎల్‌ఓలు ఓటర్లకు ఇచ్చిన ఎన్యూమరేషన్ ఫారాలను తప్పులు లేకండా నింపి బిఎల్‌ఓలకు అందజేయాలని చండూరు మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ సామ సుజాత యాదవరెడ్డి ఓటర్లకు సూచించారు. మంగళవారం మున్సిపాలిటీలో 3 వార్డులో కొనసాగుతున్న సర్ ప్రక్రియను కౌన్సిలర్ పరిశీలించి ఓటు హక్కు నమోదుపై అవగాహన కల్పించారు. ప్రతి ఓటరు బిఎల్‌ఓకు సహకరించి సర్ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌ఓ పాలకూరి సునీత, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కళ్లెం సురేందర్ రెడ్డి, చంద్రమౌళి, చొప్పరి నర్సింహ్మా, కారింగు పరమేష పాల్గొన్నారు.

## హోమ్‌స్టెడ్ మొక్కల పంపిణీ



**ప్రజాపక్షం/చండూరు :** ప్రజలు మొక్కలను తమ ఇంటి ఆవరణలో నాటి వాటిని సంరక్షించి పచ్చని చండూరు నిర్మాణంలో భాగస్వాములు కావాలని మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు చండూరు మున్సిపాలిటీ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం మున్సిపాలిటీలోని 10వ వార్డులో మున్సిపల్ కమీషనర్ ఎల్.మల్లేశం, 10వ వార్డు కౌన్సిలర్ కటకం రమేష్‌తో కలిసి ఇంటింటికి హోమ్‌స్టెడ్ మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిల్ సభ్యులు బుషిపాక వాసు, సామ సుజాతయాదవరెడ్డి, జెల్ల ధనమ్మశ్రీనివాస్, కొర్రెడ్డి మధు, కోడి సుష్మావెంకన్న, కోఆప్షన్ సభ్యులు మొగుదాల సత్తమ్మ, షేక్ ఖలీల్, షేక్ సలీమా, మున్సిపల్ మేనేజర్ రాములు, సాయి భరద్వాజ్, శ్రీరాములు, జగన్, సాయిరాం, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ అరవింద్ రెడ్డి, మున్సిపాలిటీ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## సవరణకు సహకరించాలి

**ప్రజాపక్షం/హాలియా:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఇంటింటికి వచ్చే బిఎల్‌వో లకు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు. ఓటరు జాబితా సవరణ వచ్చే నెల 24 వరకు జరుగుతుందని దీనిలో భాగంగా మంగళవారం బిఎల్‌వోలు చేపట్టిన ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ఎన్యుమరేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఇందులో భాగంగా బిఎల్‌వోలు సూపర్వైజర్లు ఇంటింటికి వచ్చి ఓటరు ఎనిమరేషన్ ఫామ్స్ ఇస్తారని దానిలో ఉన్న వివరాలను నమోదు చేసి అవసరమైన డాక్యుమెంట్లు అందజేయాల్సి ఉంటుందని చెప్పారు. 2022లో నిర్వహించిన సవరణ కార్యక్రమం ఆధారంగా తీసుకొని మ్యాపింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు ఎక్కడ నివాసం ఉంటే అక్కడ ఓటర్ నమోదు చేసుకోవచ్చని సూచించారు.



## ఏఐటీయుసి మండల మహాసభల కరపత్రం ఆవిష్కరణ



**ప్రజాపక్షం/మునుగోడు :** ఈ నెల 10న జరిగే మునుగోడు మండల ఏఐటీయూసీ 11వ మహాసభను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను పిలుపునిచ్చారు.మంగళవారం మండల కేంద్రంలో ఏఐటీయూసీ 11వ మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసమే ధ్యేయంగా దేశంలో ఏర్పడ్డ మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని వారన్నారు.కొత్త లేబర్ కోడ్ ల వల్ల కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని తక్షణమే కేంద్ర ప్రభుత్వం లేబర్ కడ్ లను ఉపసంహరించుకోవాలని అన్నారు. అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని హమాలీ కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. పాలకులు ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు దుబ్బ వెంకన్న, ప్రధాన కార్యదర్శి బెల్లం శివయ్య, సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు తిరిగి లింగస్వామి, నెల్లూరు హమాలీ కార్మిక సంఘం నాయకులు ఖాసీం, చండపాక యాదయ్య, బొల్లం రాములు, సిరగోని మారయ్య, కొమ్ము లక్ష్మయ్య, బొల్లు శ్రీను పాల్గొన్నారు.

### వర్గీకరణ సాధనే ధ్యేయంగా సాగిన

## సుదీర్ఘ పోరాటం ఎందరికో ఆదర్శం



రామాంజి సైదులుమాదిగ

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మాదిగల హక్కుల సాధన, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ధ్యేయంగా ఆవిర్భవించి ఎమ్మార్పీఎస్ 34వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మిర్యాలగూడ మండల పరిధిలో ఘనంగా జరిగాయి. ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్నమాదిగ ఆదేశాల మేరకు మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో మంగళవారం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు రామాంజి సైదులు మాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రామాంజి సైదులుమాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ గడిచిన 34 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో చారిత్రాత్మక విజయాలను సాధించిందని పేర్కొన్నారు. దేశంలో హక్కుల కోసం పోరాడే మరెన్నో కుల సంఘాలకు ఎమ్మార్పీఎస్ ఒక దిక్సూచిగా, ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ సాధన కోసం, మాదిగ బిడ్డల భవిష్యత్తు కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అసువులుబాసిన మాదిగ అమరవీరుల త్యాగాలు ఎన్నటికీ వృథా పోవన్నారు. అమరవీరుల ఆశయ సాధన కోసం, వర్గీకరణ తుది విజయం సాధించే వరకు ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు దక్కేలా చేయడంలో ఎమ్మార్పీఎస్ పోరాటాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకపంగు కాశయ్య మాదిగ, కోర్ కమిటీ సభ్యులు కందుల పెద్ద సైదులు మాదిగ, జిల్లా నాయకులు బలుగూరి పోలు, బొజ్జ హానోకు, నల్గొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుల్లెంల ఏడుకొండలు, వేములపల్లి మండల అధ్యక్షులు వల్లపుదాసు కిరణ్ కుమార్, తుంగపాడు మాజీ సర్పంచ్ మచ్చ వెంకన్న, కొండేటి మధు, ఎమ్మార్పీఎస్ స్థానిక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పరస్పర ఆరోపణలే తప్ప అభివృద్ధి శూన్యం




**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ప్రజలకు చెప్పుకోదగ్గ అభివృద్ధి కనిపించలేదని, పరస్పర ఆరోపణలు తప్ప పాలనలో పురోగతి లేదని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. మంగళవారం మిర్యాలగూడలో నిర్వహించిన సీపీఎం కార్యకర్తల రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అప్పుల మీద అప్పులు చేస్తూ ప్రజలను మరింత భారంలోకి నెడుతోందన్నారు. అభివృద్ధి పేరుతో ప్రజలకు భ్రమలు కల్పిస్తున్నారని, కానీ వారి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టడం లేదని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా ప్రజల ఆశలను నెరవేర్చడంలో విఫలమైందని, 12 ఏళ్ల పాలనలో సామాన్య ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, తగిన సమయంలో తగిన తీర్పు ఇస్తారని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వామపక్ష భావజాలానికి ఆదరణ పెరుగుతోందని, పెట్టుబడిదారీ దేశాల్లో కూడా కమ్యూనిస్టు సిద్ధాంతాల ప్రభావం కనిపిస్తోందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా ఉద్యమాల అవసరం మరింత పెరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ శిక్షణ తరగతుల్లో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి బండారు రవికుమార్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అబ్బాస్, జిల్లా కార్యదర్శి వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత

### మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)లో ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా పాల్గొని, ఓటు హక్కును పరిరక్షించుకోవాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు. మంగళవారం సంబంధిత బీఎల్‌ఓల నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను స్వీకరించిన ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఓటరు ఫారాన్ని పూర్తిగా నింపి, అవసరమైన ధ్రువపత్రాలు జతచేసి నిర్ణీత గడువులోగా బీఎల్‌ఓలు లేదా ఎన్నికల అధికారులకు అందజేయాలని కోరారు. నిర్లక్ష్యం వల్ల ఓటరు నమోదు, సవరణలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు ఎన్నికల సంఘానికి సహకరించి ఎస్ఐఆర్‌ను విజయవంతం చేయడంతో పాటు ఇతరుల్లోనూ అవగాహన కల్పించాలని సూచించారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సూచనల మేరకు పార్టీ నాయకులు, బీఎల్‌ఏలు ఇంటింటికీ వెళ్లి ఒక్క అర్హ ఓటరూ జాబితా నుంచి మిస్ కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.



## కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/చండూరు :** చండూరులోని తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు తహసీల్దార్ రమాకాంత్ శర్మతో కలిసి కళ్యాణ లక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సరిత, పుల్లెంల సర్పంచ్ ముక్కాముల వెంకన్న, మాజీ ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ బివిఎస్ రెడ్డి, పుల్లెంల ఉప సర్పంచ్ సిహెచ్ ఊషయ్య , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐతరాజు మల్లేశం, వడ్డగోని చంద్రశేఖర్, లింగస్వామి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## యూరియా పట్ల ఆందోళన చెందొద్దు



మండల వ్యవసాయ అధికారి మల్లేశం

**ప్రజాపక్షం/చండూరు :** రైతులు యూరియా పట్ల ఆందోళన చెందవలసిన అవసరం లేదని చండూరు మండల రైతులకు కావాలసిన యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి మల్లేశం తెలిపారు. ఎఫ్ఎస్‌సిఎస్ ఆధ్వర్యంలో యూరియా బుక్ చేసుకున్న రైతులకు మంగళవారం మండల పరిధిలోని కస్తాల రైతు వేదిక వద్ద యూరియా బస్తాలను రైతులకు అందజేశారు. ఈ సీజన్‌కు సరిపడా యూరియా అందుబాటులో ఉందని యూరియా కావలసిన రైతులు స్లాట్ బుక్ చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మహేష్, సీఈఓ అమరేందర్‌రెడ్డి, స్టాఫ్ ఫణీంద్ర, రైతులు పాల్గొన్నారు.

## హరీష్‌రావును కలిసిన మల్లేష్



**ప్రజాపక్షం/–నకిరేకల్ :** తెలంగాణ గౌడ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన గుండాల మల్లేష్ గౌడ్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి.హరీష్‌రావును మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశా రు. ఈ సందర్భంగా హరీష్‌రావు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి, గౌడ్ సంఘం పటిష్టత, బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. గౌడ్ వృత్తిదారుల సమస్యల పరిష్కారంతో పాటు సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారని ఆయన తెలిపారు.

## రైతులకు అందుబాటులో విత్తనాలు

**ప్రజాపక్షం/మునగాల:** మండలంలోని ఎలినో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉన్నందున ఆరుతడి పంటలైన పెసర, కంది, పంటలను రైతులు పండించాలనే ఉద్దేశ్యంతో పెసర, కంది విత్తనాలు తెప్పించినట్లు మండల వ్యవసాయ అధికారి బుంగరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మునగాల ప్రాథమిక సహకార సంఘం నందు 104 కిలోల పెసర ఎంజిజి 385 రకం విత్తనాలు 52 కిలోల కంది పిఆర్‌జి 176 రకం విత్తనాలు కలవు. పెసర నాలుగు కిలోల సంచి 544 రూపాయలు, కంది 4 కిలోల సంచి 520రూపాయలు, జీలుగ విత్తనాలు 2760 కిలోలు అందుబాటులో ఉన్నాయని జీలుగ 30 కేజీల బస్తా 2453 రూపాయల ధర ఉన్నట్లు తెలిపారు. కావాల్సినరైతులు దరఖాస్తు ఫారం పట్టాదార్ పాస్ పుస్తకం జీరాక్స్, ఆధార్‌కార్డు జీరాక్స్ తీసుకుని మునగాల సహకార సంఘాన్ని సంప్రదించాలని కోరారు.

## ‘సర్’ను పకడ్బందీగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/మునగాల:** సర్‌ను పకడ్బందిగా నిర్వహించాలని, ఓటర్ వివరాలు జాగ్రత్తగా పూరించాలని మునగాల తహసిల్దార్ సరిత అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో సర్‌పై బిఎల్‌వోల కు అవగాహన కల్పించారు. ఓటర్ వివరాలు జాగ్రత్తగా పూరించాలని, ఓటర్‌కు అవగాహన కల్పించాలని, తెలియని వారికి తెలియజెప్పాలని అన్నారు. బిఎల్‌ఎ లు బిఎల్‌వోలకు సహకరించాలన్నారు. త్వరగా ఓటర్ వివరాలు ఆన్‌లైన్‌లో చేర్చమని బిఎల్‌వో లకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌వోలు సుధారాణి, షేక్ షబాన, ఓటర్లు బండారు గురవయ్య, రాయిరాల సుమన్, మాదాసు రాంతేజ పాల్గొన్నారు.

## పిఆర్‌టియు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు




**ప్రజాపక్షం/అర్వపల్లి :** పిఆర్‌టియు టిఎస్ జాజిరెడ్డిగూడెం మండల శాఖ అధ్యక్షులు ఉల్లెందుల సైదులు, ప్రధాన కార్యదర్శి జలగం పురుషోత్తం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అర్వపల్లి నందు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి, క్రమశిక్షణ కమిటి మెంబర్ కందుకూరు శివశంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. మల్లేష్, డి. ఎల్లయ్య, చంద్రారెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

# పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** నిబంధనలకు విరుద్ధంగా స్టేషనరీ విక్రయిస్తున్న ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని బిఆర్‌ఎస్‌వి నాయకులు బంటు సందీప్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధిక ఫీజులను నియంత్రణ చేయాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో డిఆర్‌ఓ ప్రేమ్‌రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని కొన్ని ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా స్టేషనరీ పేరుతో పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాల నుండి రకరకాల కోర్సుల ఐఐటి, జెఈఈ మెయిన్, నీట్ కోర్సుల పేరుతో ఒక్కో విద్యార్థి దగ్గర నుండి వేలాది రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. పేద, మధ్య తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజు కట్టే పరిస్థితి లేక అప్పులు చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చామకూరి మహేందర్, లావూరి వాసు, బాదె అంజి, ఎలబోయిన వంశీ, వి. నవీన్ పాల్గొన్నారు.

# పశు ఔషధ బ్యాంకునకు 5 వేల రూ. ఔషధాల విరాళం

### మూగజీవాలపై పందిరి సత్యనారాయణ ప్రేమ అసామాన్యం



**ప్రజాపక్షం/కోదాడ:** పట్టణ ప్రాంతీయ పశువైద్యశాలలో జంతు సంరక్షణ, పశు పోషకుల చేయూతకై దాతల సహకారంతో నిర్వహిస్తున్న పశు ఔషద బ్యాంకునకు కోదాడ పట్టణ వాసి పందిరి సత్యనారాయణ ఐదువేల రూపాయల పశు ఔషదాలను విరాళంగా అందించారు. దాత సత్యనారాయణ మాట్లాడుతూ ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.పెంటయ్య మూగ జీవాల ప్రాణ సంరక్షణకు చేస్తున్న అవిరామ కృషి తనను ఎంతగానో ఆకర్షించిందని, జీతం కోసం ఏదో సమయం ప్రకారం పని చేసి వెళ్లిపోతున్న వారెందరో ఉన్న ఈ రోజుల్లో ఉద్యోగానికి మించి కష్టానికి వెరవకుండా నిత్యం వైద్యంతో పాటు పశు పోషకులకు పెట్టుబడి తగ్గించి పశుపోషణ లాభాల బాటలో నడిపించడానికి దేశంలో ఎక్కడలేని విధంగా కోదాడ పట్టణంలో అందిస్తున్న సేవలకు సహాయంగా పశు ఔషదాలను విరాళంగా అందించడం జరిగిందన్నారు.అత్యంత ప్రేమతో జంతు సంరక్షణకు విలువైన అత్యవసర ఔషదాలను విరాళమిచ్చిన పందిరి సత్యనారాయణ దాతృత్వం అభినందనీయమన్నారరు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య, వెటర్నరి అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సిరిపురం సురేందర్, సిబ్బంది శివ, చంద్రకళ పాల్గొన్నారు.

# సాంస్కృతిక సమరగీతం అరుణోదయ నాగన్న



**ప్రజాపక్షం/కోదాడ:** సాంస్కృతిక సమరగీతం అరుణోదయ నాగన్న అని అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి ఉదయగిరి అన్నారు. మంగళవారం స్థానిక లాల్ బంగ్లాలో అరుణోదయ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, ప్రజావాగ్గేయకారుడు కామ్రెడ్ నాగన్న మృతికి సంతాపంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగన్న ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం రాజారం గ్రామంలో జన్మించాడని అన్నారు. విప్లవోద్యమాలకు కేంద్ర బింధువైన ఆ గ్రామంలో అనేక మంది ప్రభావంతో విప్లవోద్యమ బాట పట్టాడని తెలిపారు. ఆమోఘమైన కంఠంతో అరుణోదయ నాయకులలో ఒకడిగా ఎదిగాడని, అనేక ఉద్యమాలలో తన ఆటపాటలతో ప్రజలను చైతన్యపర్చిన పాటగాడని తెలిపారు. కళకల కోసం కాదని కళ ప్రజల కోసమని నమ్మిన అచరణశీలి అని వివరించారు. తన మధుర కంఠంతో ఎన్నో పాటలకు ప్రాణం పోసాడని అమరుల త్యాగాలను గానం చేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి వి.నర్సింహారావు, వీరబాబు, విజయ్, నర్సింహారావు, రవితేజ, సాలమ్మ, ఖాసీం, చోటు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తున్నట్లు మండల విద్యాధికారి రమావత్ నాగేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెండ్లీపాకల గ్రామంలో గ్రామ ప్రజల సహకారంతో విద్యార్థుల సంఖ్యను పెంచిన పూర్వ ప్రాథమిక పాఠశాలను జ్యోతి ప్రజ్వలన చేసి ఎంఈవో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు గురు విద్యార్థులతో ఉన్న పాఠశాలలో గ్రామ ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారంతో 50 మంది విద్యార్థులు చేరడం హర్షనీయం అని అన్నారు. పాఠశాలకు అవసరమైన ప్రీకాస్ట్ గోడ, మంచినీటి వసతులను కల్పిస్తామని సర్పంచ్ బోయిన శేఖర్‌యాదవ్, పంచాయతీ కార్యదర్శి జైహిందర్ తెలిపారు. ఉపాధ్యాయుల మీద నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించినందువలన వారికి నాణ్యమైన బోధన అందించాలని ఎంఈవో సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్, ఉపాధ్యాయురాలు మానస, సర్పంచ్ బోయిన శేఖర్‌యాదవ్, పంచాయతీ కార్యదర్శి జైహిందర్, ప్రజా ప్రతినిధులు పాక అనిల్, ఆంజనేయులు, నగేష్, ధనలక్ష్మి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఇహెచ్‌ఎస్ ట్రస్టులో స్థానం విశ్రాంత ఉద్యోగులు హర్షం

**ప్రజాపక్షం/నడిగూడెం:** ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ అధ్యక్షులు ఎండి ఖలీల్ అహ్మద్ మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు ఈహెచ్‌ఎస్‌లో స్థానం కల్పించడం పట్ల హార్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు రెండు రోజుల్లో హెల్త్ కేర్ ట్రస్టు ద్వారా విధి విధానాల ఏర్పాటు చేస్తామని చెప్పడం ప్రభుత్వానికి, విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు పేరి వెంకటరెడ్డి కి అభినందనలు తెలిపారు. అనంతరం కాగిత రామచంద్రాపురం గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల గౌరవ అధ్యక్షులు బండారు నాగేశ్వరరావు, సోంపంగు నాగమ్మ ఇరువురి జన్మదినం సందర్భంగా శాలువాలు కప్పి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గుండు అనంతరాములు, లావూరి బాలాజీనాయక్, ఎండి ఇబ్రహీం, అలుగుబెల్లి అప్పారెడ్డి, రంగారెడ్డి, రామయ్య పాల్గొన్నారు.

## యువజన సంఘం అధ్యక్షులుగా మాడుగుల నవీన్ కుమార్



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం అధ్యక్షులుగా మాడుగుల నవీన్ కుమార్ నియామకమయ్యారు. మంగళవారం పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు నియామక పత్రం అందజేసి మాట్లాడారు. మాడుగుల నవీన్ కుమార్ గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్‌గా, శ్రీవాసవి సేవా సమితి సభ్యులుగా సేవలు అందించడం అభినందనీయమన్నారు. నవీన్ నియామకం పట్ల పలువురు ఆర్యవైశ్య నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాస్, బిక్కుమల్ల కృష్ణ, ఉప్పల శ్రవణ్ కుమార్, సత్యనారాయణ, గుండా వెంకన్న, ఓరుగంటి రామ్మూర్తి, మిట్టపల్లి రమేష్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించొద్దు

**ప్రజాపక్షం/అర్వపల్లి :** ట్రాఫిక్‌కు ఎక్కడా అంతరాయం కలిగించవద్దని అర్వపల్లి ఎస్‌పి పి. మధు సూచించారు. రహదారిపై పండ్లు, పూల వ్యాపారులు, టిఫిన్ సెంటర్ నిర్వాహకులు, వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా వ్యాపారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల సౌకర్యం ట్రాఫిక్ సజావుగా సాగేందుకు ప్రజలంతా పోలీస్ శాఖకు సహకరించాలని అన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉచిత వైద్యశిభిరాలు నిర్వహించడం అభినందనీయం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఉచిత వైద్యశిభిరాలను నిర్వహించడం అభినందనీయమని వార్డు కౌన్సిలర్ కోడి శిరీష శివ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 25వ వార్డులో వాసన్ లేజర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత కాలంలో కంటి సంబంధిత సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయన్నారు. సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకోవడం ద్వారా తీవ్రమైన ఇబ్బందులను నివారించవచ్చని సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్ధేశంతో ఉచిత వైద్య శిభిరాలు నిర్వహించడంతోపాటు అవసరమైన వారికి కంటి ఆపరేషనను కూడా చేస్తున్నారని అన్నారు. ప్రజలు ఇటువంటి ఆరోగ్య శిభిరాలని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోర శభరి, సాయి, శివరాజు, బోయిన సాయి, కోడి రాజేష్, నాగరాజు, వెన్నెల, రమణ పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి తృతీయ వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/రామన్నపేట :** ఇంద్రపాలనగరం గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ పద్మావతి అలివేలు మంగ సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న తృతీయ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి కళ్యాణానికి పట్టువస్త్రాలు,తలంబ్రాలను గ్రామ సర్పంచ్ గర్దాసు విక్రమ్ సమర్పించారు. శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ, ఇంద్రపాలనగరం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కళ్యాణ మహోత్సవానికి ఇంద్రపాలనగర గ్రామ ప్రజల తరుపున సర్పంచ్ గర్ధాస్ ప్రవళిక విక్రమ్ మరియు వారి కుటుంబ సభ్యులు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గర్ధాస్ ప్రవళిక విక్రమ్ మాట్లాడుతూ 'గ్రామంలోని ఈ ప్రాచీన వెంకటేశ్వర స్వామి దేవాలయం తృతీయ వార్షిక కళ్యాణోత్సవాలను ప్రతి సంవత్సరం భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం మనందరి అదృష్టం.స్వామివారి కృపతో గ్రామంలో సుభిక్షం,శాంతి నెలకొనాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నపాక పద్మావతి శ్రీనివాస్ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. కళ్యాణానంతరం భక్తులకు అన్నప్ర

## ఘనంగా జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/బొమ్మలరామారం:** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను మండల ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు మైలారం సుదర్శన్, మాజీ ఎంపీటీసీ మాంధాల రామస్వామి, వార్డ్ మెంబర్ రామకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ బొర్రా నరసింహ, నరసింహ, ఎమ్మార్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చేనేత సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలి



డిసిఎంఎస్ మాజీ జిల్లా డైరెక్టర్ జెల్ల వెంకటేష్

**ప్రజాపక్షం/రామన్నపేట :** చేనేత సహకార సంఘాల అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన పాలకవర్గం కృషి చేయాలని డిసిఎంఎస్ మాజీ జిల్లా డైరెక్టర్ జెల్ల వెంకటేష్ అన్నారు. నూతనంగా మంగళవారం టెర్రీ కాటన్ చేనేత సహకార సంఘం పాలకవర్గం వర్గాన్ని ఆయన శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన పాలకవర్గం కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. సంఘం నూతన అధ్యక్షునిగా పెండెం వేణు, ఉపాధ్యక్షునిగా వనం నరసింహ కార్యదర్శిగా దొంత నాగరాజు, డైరెక్టర్లుగా గంజి సువర్ణ, సూర్య పెల్లి లావణ్య, అప్పం సంతోష, పెండం భావనారుషి, బోడ యాదగిరి, వనం సత్యనారాయణ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా కే.సురేష్ నిర్వహించి నియామక పత్రాలను అందజేశారు.

# ప్రజల ఆరోగ్య సూత్రాలపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/రామన్నపేట :** ప్రజలు ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ సంపూర్ణ ఆరోగ్యంతో జీవనం సాగించాలని రియా మౌర్య అన్నారు.హైదరాబాద్‌లోని దోమలగూడలో రిషా రియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన సదస్సు లో అక్కడి ప్రజలకి ప్రజల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అక్కడ మురికి కాలువలు ఎక్కువ ఉంది, దోమల బెడద ఎక్కువగా ఉంటుందని, వాటి వల్ల రానున్న రోజుల్లో వర్షాల కారణంగా మురికిని లేకుండా చేసుకోవాలని, ఇళ్ల చుట్టూ పక్కల ప్రదేశాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఆరోగ్యమే మహా భాగ్యం అనే నినాదంతో అందరూ ముందుకు సాగుతూ, ఆరోగ్యం పట్ల ఎవరు కూడా నిర్లక్ష్యం చేయకూడదని,ఎలాంటి జబ్బుల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఆరోగ్యం పట్ల ఎలాంటి అనుమానం వచ్చిన వెంటనే వైద్యలను సంప్రదించాలని, రానున్న కాలంలో రిషారియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడికల్ కాంపు లు ఏర్పాటు చేసి, ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# నీటి సంరక్షణలో విద్యార్థుల భాగస్వామ్యం కావాలి



**ప్రజాపక్షం/నకిరేకల్ :** భవిష్యత్‌లో నీటి కొరతను అధిగమించాలంటే విద్యార్థులను నీటి సంరక్షణ ఉద్యమంలో భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉందని మండల విద్యాశాఖ అధికారి మేక నాగయ్య మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ పేర్కొన్నారు.మంగళవారంనకిరేకల్ మండలంలోని గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నీటి సంరక్షవిద్యార్థుల భాగస్వామ్యం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నీటి పొదుపు, వర్షపు నీటి సంరక్షణ, ప్లాస్టిక్ నిషేధం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం మొక్కలు నాటి, ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలని సందేశమిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి, జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోదాటి రాములు, కళాకారులు వేముల పుష్ప,నిర్మల,వసంత, లతీఫ్, ఏపీఓ ఉన్నారు.

# అధిక ధరలను అరికట్టడంలో వ్యవసాయ శాఖ విఫలం

చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి.



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రస్తుత వానకాలం సీజన్‌లో రైతులకు అవసరమైన డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల కృత్రిమ కొరతను సృష్టించి బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవడంలో వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మిర్యాలగూడలో మంగళవారం నిర్వహించిన పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్కెట్‌లో ఎరువుల దుకాణదారులు ఎంఆర్పీ ధరల కంటే బస్తాకు రూ.300 నుండి రూ.400 వరకు అదనంగా వసూలు చేస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నా అధికారులు మౌనంగా ఉంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ రైతుల పాలిట శాపంగా మారిందని, సకాలంలో యూరియా అందక వరి సాగు చేసిన రైతులు పెట్టుబడులు నష్టపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఈ యూరియా యాప్‌ను తెరపైకి తెచ్చిందని చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. ఈ విధానంపై తాను హైకోర్టును ఆశ్రయించడంతో ప్రభుత్వం కోర్టుకు సమర్పించిన 200 పేజీల నివేదికలో ఎలాంటి వాస్తవాలు లేవన్నారు. మీ సేవ కేంద్రాలు, టోల్ ఫ్రీ నెంబర్ల ద్వారా యూరియా అందుతుందని ప్రభుత్వం చెబుతున్న మాటలు క్షేత్రస్థాయిలో ఎక్కడా అమలు కావడం లేదని ధ్వజమెత్తారు. ముఖ్యంగా నిరక్షరాస్యులైన పేద రైతులకు, కౌలు రైతులకు ఈ యాప్ వల్ల ఎరువులు పొందే అర్హత లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం తక్షణమే స్పందించి యూరియా యాప్‌ను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో లాగా అన్ని రిటైల్ దుకాణాలలో రైతులకు నేరుగా, సులభంగా యూరియా లభించేలా పాత పద్ధతినే పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్న బ్లాక్ మార్కెట్ వ్యాపారులపై తనిఖీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, సర్పంచులు పీసీకే ప్రసాద్, వెంకటేశ్వర్లు, నాయకులు పులి జగదీష్ చంద్ర, రవీందర్ నాయక్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఆవుల వెంకటేశం ఆశయ సాధనకు కృషి



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమరుల స్ఫూర్తి యాత్ర బృందం నాలుగవ రోజు యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి చేరుకుందని, ఆవుల వెంకటేశం ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులు కళమ్మ, మహేష్, మాధవిలను పరామర్శించి ఆవుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్‌లు తెలిపారు. ఆవుల వెంకటేశం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శిగా దశాబ్ద కాలం పని చేశారు. ఆనాడు గొల్ల, కురుమలను ఐక్యం చేసి, సొసైటీల నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించారు. వారి సేవలు సంఘానికి ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. వారి కుటుంబానికి సంఘంఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు.గొల్ల,కురుమలు మన సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్, రాష్ట్ర నాయకులు చల్ల మల్లయ్య, కడెం లింగయ్య, జిల్లా గౌరవ అధ్యక్షుడు బండారు నర్సింహ్మా, అధ్యక్షుడు మద్దెపురం రాజు, కార్యదర్శి దయ్యాల నర్సింహ్మా, ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం, సహాయ కార్యదర్శి కొండె శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యులు గునమోని అయిలయ్య, బీమనబోయిన బాలరాజు, స్థానిక సర్పంచ్ సోమల్ల వెంకటేష్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్,సంఘం మండల కార్యదర్శి పిడుగు బాబు,స్థానిక సొసైటీ అధ్యక్షులు కసరబోయిన స్వామి,పిడుగు కిష్టయ్య,కసరబోయిన గోపాల్,కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొక్కొండ లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకలు



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ మందకృష్ణ మాదిగ పుట్టినరోజును సుభాష్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఆ మహానేత పుట్టినరోజును పురస్కరించుకొని రామన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ నందు పండ్ల పంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ 33 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి వర్గీకరణ సాధించిన ఘనుడు ఆయన అని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఈర్లపల్లి మల్లయ్య ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరియు ఉత్తటూరు సర్పంచ్, కోళ్ల రామకృష్ణ, సురేందర్రావు, బొడ్డు శంకరయ్య, మేడి శంకరయ్య, నకరికంటి మొగులయ్య, కొమ్ము రామస్వామి, నోముల ప్రవీణ్, కొమ్ము యాదయ్య, గాదె ఐలయ్య, నోముల కృష్ణ, నోముల విష్ణు, మేడి ఆంజనేయులు, మేడి స్వామి, ముత్యాల లింగయ్య, గ్రామశాఖ అధ్యక్షులు, బందేల నరేష్, గాదె ప్రభాకర్, మేడి రాజు, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు బందెల వెంకన్న, బందెల నరసింహ, స్వామి, బలరాం, మల్లేష్, ప్రసాద్, బూడిద నర్సింహా, రవి, శంకర్, మహేష్, కృష్ణ, మహేష్ బాబు, సాయిలు, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గిరిజనుల శీతల భవాని పండుగ

**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండలంలోని కొత్తగూడెం గ్రామంలో గిరిజనుల ఆరాధ్య దైవం శీతల భవాని పండుగ మంగళవారం ఘనంగా గ్రామ ప్రజలంతా కలిసి జరుపుకున్నారు. గిరిజన సమాజాల జీవితంలో దైవారాధన అనేది కేవలం ఆచారం కాదు అది వాళ్ళ జీవన విధానమని గిరిజనులు చెప్పడం జరుగుతుంది. అడవి, కొండలు, నీరు, పంటలతో ముడిపడి ఉన్న ప్రతి విషయానికి ఒక దైవాన్ని ఆరాధించడం సంప్రదాయంగా వస్తుంది. అలాంటి దైవాలలో శీతల భవాని గిరిజనులకు ముఖ్యమైన ఆరాధ్య దేవతగా పూజిస్తారు. శీతల భవాని అంటే చల్లబరిచే తల్లి కష్టాల నుండి కాపాడే శక్తి అని అర్థం. గిరిజనులు ఈమెను పూజిస్తే వ్యాధుల నుండి ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే వ్యాధుల నుండి కాపడడంతో పాటు కరువు నుండి కాపాడుతుందని నమ్ముతారు. ఆమెని సంతోషపెడితే పంటలు బాగా పండుతాయని గిరిజనుల నమ్మకం.

## కెజిబివిలో గెస్ట్ అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ :** మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ ఎం పిహెచ్ డబ్ల్యు ఒకేషనల్ కోర్సు బోధన కోసం తాత్కాలిక ప్రాతిపదికన గెస్ట్ అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు కోరుతున్నట్లు స్పెషల్ ఆఫీసర్ కవిత తెలిపారు. మహిళా అభ్యర్థుల నుండే దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఎంఎస్సీ నర్సింగ్ ఉత్తీర్ణులై ఉండాలని, కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల10లోపు తమ దరఖాస్తులను కేజీబీవీ కళాశాల కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

# గంగాపురం సుగుణయ్య మరణం సిపిఐకి తీరని లోటు

ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండల కేంద్రం నివాసులు సీపీఐ ప్రముఖ నాయకురాలు గంగాపురం లక్ష్మమ్మ కుమారుడు గంగాపురం సుగుణయ్య(66) మంగళవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. గుండె సంబంధ వ్యాధితో బాధపడుతున్న సుగుణయ్య గత ఐదు రోజుల క్రితం గుండె నొప్పి రావడంతో ఓజోన్ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ వైద్యులు స్టంట్ అమర్చారు. తదుపరి బ్లడ్ ప్రెషర్ పెరగక పోవటంతో మూత్ర సంబంధ డయాలసిస్ పరీక్షలు నిర్వహించారు. అయినా ఆరోగ్య పరిస్థితి మెరుగుపడలేదు. వెంటిలేషన్ కూడా అమర్చారు. శరీరంలో ఇన్ఫెక్షన్ పెరిగి ఇతర అవయవాలపై ప్రభావం పడుతుందని వైద్యులు తెలిపారు. పరిస్థితి గమనించిన కుటుంబ సభ్యులు ఆయనను నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఆసుపత్రిలో బెడ్స్ లభించక మరొక ప్రైవేట్



ఆస్పత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. నారాయణ పురం మండలం, ప్రాంతంలో సీపీఐ పార్టీ గట్టి కార్యకర్తగా ఆయన పని చేశారు. గ్రామాభివృద్ధికి, పార్టీ ప్రగతికి వారి కుటుంబం విశేషమైన కృషి చేసింది. ఆయనకు భార్య సుధారాణి కుమారుడు రాజశేఖర్, ముగ్గురు కుమార్తెలు కరుణ అరుణ స్వప్న ఉన్నారు. ఆయన మృతదేహాన్ని హైదరాబాద్ నుండి నారాయణపురం తీసుకొచ్చారు. అంత్యక్రియలు స్మశాన వాటికలో జరిగాయి.

**పలువురు సంతాపం..**

గంగాపురం సుగుణయ్య నివాసంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు ఆయన మృతదేహంపై ఎర్ర జెండా కప్పి జోహార్లు అర్పించారు. ఆయన మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు అన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు చిలివేరు అంజయ్య,కలకొండ సంజీవ , సీపీఐ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రుద్ర రాములు, మండల కార్యవర్గ సభ్యులు పల్లె మల్లారెడ్డి, వీరమల్ల యాదయ్య, సర్పంచ్ ముత్యాల అంజయ్య,పబ్బు మాధవులు, సత్యనారాయణ, గోపాల్,సుర్వి నరసింహ, సింగపంగ రమేష్, పల్లె గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు ఉప్పల లింగస్వామి, బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుర్వి యాదయ్య, పలు పార్టీల నాయకులు పాల్గొని సంతాపం తెలియజేశారు.

# కామ్రేడ్ బింగి నరహరి మృతికి సిపిఐ ఆధ్వర్యంలో నివాళి.



ప్రజాపక్షం/యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట మండలంలోని గౌరాయపల్లి గ్రామానికి చెందినభారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) గ్రామ శాఖ శాఖ కార్యదర్శి బింగి నరహరి అనారోగ్యంతో మృతి చెందారు. వారి భౌతిక గాయానికి సిపిఐ నాయకులు అరుణ పతాకాన్ని కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించినటువంటి నరహరి కమ్యూనిస్టు పార్టీలో చేరి అంచలంచలుగా గ్రామ శాఖ కార్యదర్శిగా ఎదిగి, పేద ప్రజల సమస్యలు చేనేత కార్మికుల సమస్యలు ఆటో కార్మికుల సమస్యలపై పోరాటాలు చేసి వాటి పరిష్కారం కొరకు పనిచేసిన నాయకుడని కొనియాడారు. వారి మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు అని, వారి కుటుంబానికి కూడా తీరని నష్టమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరబోయిన మహేందర్, సిపిఐ మండల కార్యదర్శి కల్లెపెల్లి మహేందర్, యాదగిరిగుట్ట పట్టణ కార్యదర్శి కౌన్సిలర్ బబ్బురి శ్రీధర్, సిపిఐ సీనియర్ నాయకులు బండపల్లి నరసయ్య, బుల్లె రాములు, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘం చైర్మన్‌గా చిందం ప్రకాష్

ప్రజాపక్షం/గుండాల: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల చేనేత సహకార సంఘం చైర్మన్‌గా మంగళవారం చిందం ప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయులుగా ఏలే కృష్ణ, కార్యదర్శిగా వల్లాల సరస్వతి, కోశాధికారిగా మధు, డైరెక్టర్లుగా అనిత, రమేష్, వెంకటేష్, లింగమూర్తి, ఆనందులు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా చైర్మన్ చిందం ప్రకాష్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో ఎన్నికల అధికారి పి. నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి

ప్రజాపక్షం/గుండాల: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను మంగళవారం జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని, అడ్మిషన్లను పెంచాలని సూచించారు. అనంతరం తరగతి గదులను పరిశీలించి తొమ్మిదవ తరగతిలో విద్యార్థులను చదివించడంతో పాటు విద్యార్థులతో బోర్డుపై లెక్కలు చేయించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గంధం చంద్రకళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌పిఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ : ఎంఆర్‌పిఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల ఇంచార్జ్ ఏర్పుల వెంకటయ్య, నాగార్జునసాగర్ ఇంచార్జి పోలే యాదయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ జాతి అస్తిత్వం, ఆత్మగౌరవంతో పాటు అనేక కుల ఉద్యమాలకు పురుడు పోసిన ఉద్యమే ఎమ్మార్పీఎస్ అన్నారు. రాజ్యాంగంలో అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు జనాభా నిష్పత్తి ప్రకారం అందాలని, సామాజిక న్యాయం జరిగేందుకు ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ సహపాదారుడు పగడాల సైదులు యాదవ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య ముదిరాజ్,ఉపసర్పంచ్ అలివేలు శ్రీను,మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ ఆవుల నాసర్ రెడ్డి,హోలియా ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు గార్లపాటి ప్రసాద్,మాజీ మండల అధ్యక్షుడు రామయ్య, ఎస్.కె సిద్ధవల్లి, లింగాల మొగులయ్య, సుధాకర్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఎన్యూమరేషన్ ఫారాలు నింపడంలో బిఎల్ఎలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : ప్రస్తుత ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, జిల్లా డిఇఓ కోఆర్డినేటర్ చకిలం రాజేశ్వర రావు అన్నారు. కాంగెస్ పార్టీ బిఎల్ఏల పనితీరుపై మంగళవారం ఆయన పట్టణ పరిధిలోని 95, 96, 97, 98, 99 పోలింగ్ బూత్‌లు సందర్శించి ఎన్యుమరేషన్ ఫామ్‌లు నింపే విధానాన్ని పరిశీలించారు. . ముఖ్యంగా 2002 సంవత్సరంలో ఓటు హక్కు లేని వాళ్ళు, 2002 తర్వాత ఓటు హక్కు పొందిన వారు ఎన్యుమరేషన్ ఫారంలు నింపడంలో కొంత అయోమయానికి గురవుతున్నారని, అటువంటి వారికి చేదోడు వాదోడుగా ఉండి ఫారంలు సరైన రీతిలో నింపేట్లు సహకరించాలని కోరారు. ఈ ప్రక్రియలో ఇంకా ఏమైనా ఇబ్బందులు ఎదురైతే పార్టీ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని సూచించారు. బిఎల్ఓల పాత్ర ముఖ్యమైనది కాబట్టి జాబితాలో తప్పుల సవరణలు, ఓటర్ల జాబితాలో పేర్లు, వయస్సు, చిరునామా లేదా ఫోటోలలో ఉన్న తప్పులను సరిదిద్దడం, నకిలీ ఓట్లు తొలగించడం,



మరణించిన వారి పేర్లు తొలగించడం, గ్రామ వదిలి శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను జాబితా నుండి తొలగించేలా బిఎల్ఏలు ప్రముఖ పాత్ర పోషించాలన్నారు. తమకు కేటాయించిన పోలింగ్ బూత్ పరిధిలోని ప్రతి ఇంటికి చేరుకొని కార్యక్రమ ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరించి వీలైనంత ఎక్కువ శాతం ఎన్యుమరేషన్ ఫారంలను తప్పులు లేకుండా నింపి బిఎల్ఓలకు సమర్పించే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగులవాసు, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, చేనేత సహకార సంఘం డైరెక్టర్ ఎలగందుల సాయినేత పాల్గొన్నారు.

# భువనగిరి సభ భవిష్యత్తు పోరాటాలకు దిశానిర్దేశం చేసింది

### టిఆర్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : భువనగిరిలో ఇటీవల నిర్వహించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజ్యాధికార సమరభేరి సభ బడుగు, బలహీన వర్గాల సమాజానికి కొత్త దిశన చూపిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్దాల క్రితం ప్రజాచర్చ నుంచి దూరమైన భూసమస్యను పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న మళ్లీ ప్రజల ముందుకు తీసుకువచ్చి రాజకీయ ఎజెండాగా మార్చారని పేర్కొన్నారు. భూములను ఆక్రమించి, వాటి ద్వారా సంపదను కూడబెట్టిన ఆధిపత్య వర్గాలు ఆర్థిక, రాజకీయ అధికారాన్ని తమ చేతుల్లో కేంద్రీకరించుకున్నాయని విమర్శించారు. భూమి అనేది కేవలం ఆస్తి మాత్రమే కాదని, సామాజిక ఆధిపత్యా



నికి మూలాధారమన్నారు. అక్రమంగా కూడబెట్టిన భూములను గుర్తించి భూమిలేని పేదలకు పంపిణీ చేయాలనే లక్ష్యంతో పార్టీ ముందుకు సాగుతోందని చెప్పారు. ఈ అంశాన్నే భువనగిరి సభ ప్రజల ముందు స్పష్టంగా ఉంచిందన్నారు. తీన్మార్ మల్లన్న నాయకత్వంలో సామాజిక న్యాయం ఆధారంగా తెలంగాణ నిర్మాణం సాధ్యమవుతుందని, భువనగిరి సభ ఆ లక్ష్యానికి నాంది పలికిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొన్నెం మంజుల గౌడ్, పట్టణ అధ్యక్షులు కుంభం నాగరాజు, నాయకులు బొల్లె సైదులు, ఆవుల అంజయ్య, వర్రె కవిత, కోలా కరుణాకర్ పాల్గొన్నారు.

# అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

ప్రజాపక్షం/నేరేడుచర్ల: అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని జయలక్ష్మి, తదితర ఎరువుల దుకాణాలలో అకస్మిక తనిఖీలు నిర్వహించి, బిల్ బుక్కులు, స్టాక్ రిజిస్టర్స్, గోడౌన్‌లోని స్టాక్‌ను తనిఖీలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీ ధర క ంటే అధిక ధరకు ఎరువులను అమ్మకూడదన్నారు. జిల్లాలో ఎక్కడైన సరే అధిక ధరలకు ఎరువులు విక్రయించినట్లయితే వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలని తెలిపారు. సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి జావెద్ పాల్గొన్నారు.

# నీటిని వృథా చేయకుండా బాధ్యతగా వినియోగించాలి

### సర్పంచ్ మల్లెపల్లి శ్రీనివాస్ రెడ్డి

ప్రజాపక్షం/నాంపల్లి: ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి నల్లాల ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు చేపట్టిన జలజీవన్ మిషన్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ మల్లెపల్లి శ్రీనివాస్ రెడ్డి కోరారు.మండలంలోని గట్లమల్లేపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం జలజీవన్ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని రెండు ఓవర్‌హెడ్ ట్యాంకుల వద్ద పండుగ వాతావరణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి, ట్యాంకులను శుభ్రపరచడంతో పాటు సురక్షితమైన తాగునీటి సరఫరా ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో 402 నల్లా కనెక్షన్లు ఉన్నాయని, వాటి ద్వారా అందుతున్న నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని సూచించారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి, వాడిన నీరు రోడ్లపైకి వెళ్లకుండా భూగర్భ జలాల పెంపునకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సూదనబోయిన శ్రీను, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆలూరి శ్రీను, రేవల్లి, మేళ్ళవాయి, గట్లమల్లేపల్లి గ్రామాల క్లస్టర్ నీటి సరఫరా విభాగం లైన్ ఇన్‌స్పెక్టర్లు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామం ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చెందాలి

ప్రజాపక్షం/రామన్నపేట : మండల కేంద్రంలోని రైతు వేదికనందు మంగళవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి గ్రామం ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చెందాలని సూచించారు. గ్రామాభివృద్ధి ప్రణాళికలను పక్కాగా రూపొందించి, అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా విబిజిరామ్ జి పథకం కింద మంజూరైన పనులను త్వరితగతిన ప్రారంభించి, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గ్రామాల ప్రగతిలో అధికారులు,ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఎంపీడీవో ఏ.రాములు, ఎంపీ ఓ రఫీ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాఘవ, ఏ పీఓ వెంకన్న, వీరితో పాటు మండలంలోని వివిధ గ్రామాల టెక్నికల్ అసిస్టెంట్లు మరియు పంచాయతీ కార్యదర్శులు ఈ సమావేశానికి హాజరై, మంత్రి ఆదేశాల మేరకు గ్రామాల్లో చేపట్టబోయే పనుల కార్యాచరణపై చర్చించారు.

# ఘనంగా ఎంఆర్‌పిఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు









**ప్రజాపక్షం/మునగాల:** ఒక జాతి ఎదుర్కొంటున్న అవమానాలు, అన్యాయాలు, వివక్షను మూడు దశాబ్దాల క్రితమే గుర్తించి వాటి నిర్మూలన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ను స్థాపించారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. మందకృష్ణ మాదిగ ఎన్ని అవమానాలు, ఎన్ని అవరోదాలు వచ్చిన చెక్కు చెదరని సంకల్పంతో ఉద్యమాన్ని ముందుకు నడిపి అనుకున్న లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించారని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజునే ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించడం ఉద్యమ చరిత్రలో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్తపల్లి అంజయ్య, లంజపల్లి శ్రీను, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వేములపల్లిలో

**ప్రజాపక్షం/వేములపల్లి :** ఎంఆర్‌పిఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో సంఘం జెండా మండల అధ్యక్షుడు పుట్టల అనిల్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ జాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఎమ్మార్పీఎస్ చేస్తున్న పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు.గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్టల మట్టయ్య, మాజీ అధ్యక్షుడు కలు శ్రీను,సర్పంచ్ సందీప్ మాదిగ, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మర్రిగూడెంలో

**ప్రజాపక్షం/మర్రిగూడెం :** మూడు దశాబ్దాల సుదీర్ఘ ఉద్యమాన్ని ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిపి, రాజ్యంపై రాజీలేని పోరాటాన్ని నడిపి, విజయం తెలియని జాతులకు ఘన విజయాన్ని అందించిన ఉద్యమం ఎంఆర్‌పిఎస్ అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన ఉద్యమాని జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ, రాష్ట్ర నాయకులు కొమిరె స్వామి మాదిగఅన్నారు.ఎంఆర్‌పిఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం,మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో జిల్లా నాయకులు జిల్లా తిరుమలేశ్ మాదిగ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎడ్ల భగత్, వెంకటేష్,ముత్యాలు, మహేష్, మైలారపు గిరీష్, ఎడ్ల ఇస్తారు తదితరులు పాల్గొన్నారు.

### నాంపల్లిలో

**ప్రజాపక్షం/నాంపల్లి :** మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు.ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు బుషిపాక నరేష్ మాదిగ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నరేష్ మాదిగ మాట్లాడుతూ దళితులలోని అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్ దక్కేలా చేయడంలో మందకృష్ణ మాదిగ పాత్ర అపారమని కొనియాడారు. సామాజిక సేవలో,న్యాయం కోసం ఆయన చేసిన కృషికి గుర్తింపుగా 2025లో భారత ప్రభుత్వం నుండి ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డును అందుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బుషిపాక ఏడుకొండలు,ఎద్దుల యాదగిరి, గాదెపాక రాజు, బుషిపాక ప్రవీణ్, బుసిపాక ఏలియా, పల్లెటి వినోద్ కుమార్, బుషిపాక యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

### పెన్‌పహాడ్‌లో

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండల కేంద్రంలో ఎంఆర్‌పిఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం, వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 62వ పుట్టినరోజు వేడుకలు ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు కొండేటి గోపి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ ఒగ్గు రవి, కొండేటి గోపి లు మాట్లాడుతూ ఎదుమూడి గ్రామంలో కేవలం 10 మందితో మొదలైన ఎంఆర్‌పిఎస్ ప్రస్థానం నేడు దేశవ్యాప్తంగా విస్తరించి బడుగు, బలహీన వర్గాల గొంతుకగా మారిందన్నారు. వికలాంగులు, వితంతువులు ఫించన్లు, గుండెజబ్బుల బాధితుల కోసం ఆరోగ్యశ్రీ పథకం సాధించిన ఘనత ఎంఆర్‌పిఎస్ సామాజిక పోరాటాలదేనని కొనియాడారు. మందకృష్ణ మాదిగ జాతి హక్కులు, ఆత్మగౌరవం కోసం నిరంతరం పోరాడుతున్నారని ఆయన నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాతంగి సైదులు, దాసరి శ్రీను, కత్తి రవీందర్, నగరగంటి సైదులు, ఒగ్గు గోపి, కొండేటి లచ్చయ్య, కొండేటి వెంకట్, నల్ల తిరుమలేష్ పాల్గొన్నారు.

### నడిగూడెంలో

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల కేంద్రంలోని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొలుగూరి సైదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌ఛార్జి పాతకొట్ల నాగరాజు, ఏపూరి పర్వతాలు మాట్లాడుతూ వర్గీకరణ ఫలాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు. గత 32 సంవత్సరాలుగా వర్గీకరణ కోసం అలుపెరగని ఉద్యమం చేస్తూ ఎబిసిడి వర్గీకరణ సాధించిన యోధుడు, వికలాంగుల ఆత్మగౌరవం, గుండె జబ్బుల బారీన పడినవారికి ఆరోగ్యశ్రీ ప్రదాత అని ఆయన కొనియాడారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల అధ్యక్షులు మొలుగూరి సైదులు ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పండిట్ నవీన్‌కుమార్, దున్న వంశీ, లక్ష్మి నారాయణ, గంటేపంగు నమ్రుత్, నాగవరపు దాయకర్, గోపి, చరణ్, సిద్దు, అఖిల్ పాల్గొన్నారు.

### నకిరేకల్‌లో

**ప్రజాపక్షం/నకిరేకల్ :**అణగారిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం ఎంఆర్‌పిఎస్ చేపట్టిన ఉద్యమ స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకులు మాచర్ల సైదులు మాదిగ పిలుపునిచ్చారు. ఎంఆర్‌పిఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలో మండల అధ్యక్షుడు గాదె రాజు మాదిగ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.ఆసంఘం జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 32 ఏళ్లుగా అణగారిన వర్గాల హక్కులు,ఆత్మగౌరవం కోసం నిరంతర పోరాటం చేస్తూనే వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, అమరవీరుల కుటుంబాలు సహా అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు నిర్వహించిందన్నారు. ఇదే స్ఫూర్తితో సామాజిక అంశాలపై పోరాటాలను కొనసాగిస్తామని చెప్పారు.ఈకార్యక్రమంలోఆసంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల సుదర్శన్ మాదిగ, జిల్లా నాయకులు వంగూరి ప్రసాద్, మండల ఉపాధ్యక్షుడు చిట్టిపాక అంజయ్య, నాయకులు వంగూరి రాంప్రసాద్, యతాకుల యాదగిరి, వంటపాక వెంకన్న, జిల్లా లింగయ్య, కొంగల విజయ్, నకిరేకంటి వెంకటరత్నం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి ఇవ్వాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపలి:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కోసం బిఎల్‌వోలు ఇంటింటికి వెళ్ళి ఇచ్చినటువంటి ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లు వివరాలను పూర్తి చేసి సకాలంలో ఆ ఫారాలను తిరిగి బిఎల్‌వోలకు అందజేయాలని కొండమల్లేపల్లి పట్టణ ప్రజలను ఆర్‌ఐ ఓర్సు శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈసందర్భంగా ఆర్‌ఐ మాట్లాడుతూ ఓటర్లు ఫారాలు తీసుకున్నప్పటికి బిఎల్‌వోలకు సకాలంలో ఇవ్వడం లేదని అన్నారు. నిర్లక్ష్యం చేస్తే ప్రజలు తమ ఓటు హక్కును కోల్పోతారని అన్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, సామాజిక సేవకులు ఈ ఎస్‌ఐఆర్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు, బిఎల్‌వోలకు సహకరించాలని అన్నారు. ప్రతి ఓటు విలువైనది, ప్రతి ఓటరుని చేరుకోవడం మనందరి బాధ్యత అని తెలియజేశారు. నూరు శాతం ఫారాలను తిరిగి అందజేసి ఆదర్శ గ్రామంగా నిలుద్దామని కొండమల్లేపల్లి పట్టణ ప్రజలను కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాహుల్ సూచించారు. మంగళవారం మిర్యాలగూడలోని ఐఎంఏ హాల్‌లో నిర్వహించిన వైద్య సిబ్బంది సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత వర్షాకాలంలో గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉన్నందున, స్థానిక సంస్థల ప్రతినిధులతో కలిసి దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఖచ్చితమైన సమయపాలన పాటించాలని, విధులకు ఆలస్యంగా వస్తే శాఖాపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

## ప్రతి ఒక్క ఓటర్ సర్ ఫామ్‌ను నింపాలి



**ప్రజాపక్షం/మునుగోడు :** ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పకడ్బందీగా, పారదర్శకంగా ప్రతి ఒక్క ఓటరు ఎస్‌ఐఆర్ ఫామ్ ను పూర్తిచేసి బిఎల్‌ఓ లకు అందజేయాలని చండూరు ఆర్‌డివో శ్రీదేవి ఓటర్లకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని సింగారం ఉకోండి గ్రామల పంచాయతీ కార్యాలయం దగ్గర జరుగుతున్న ఓటర్ ఎన్యుమరేషన్ కార్యక్రమాన్ని ఆమె మునుగోడు తహసీల్దార్ నరేష్‌తో కలిసి పర్యవేక్షించారు. ఎస్‌ఐఆర్ పారం నింపే విషయమై అవగాహన కల్పించారు. ఇప్పటి వరకు సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాలు సంఖ్యను బెయిల్‌ను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో యాభై శాతం వరకు పూర్తి కావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్యుమరేషన్‌కు బిఎల్వో ఇతర నాయకుల సహకారంపై ఆర్‌డివో ఆరా తీసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గీత, బిఎల్‌ఓ యశోద, బీఎల్‌ఏ కుంభం చెన్నారెడ్డి, నాయకులు పోగుల ప్రకాష్, పిట్టల రఘు, కుంభం సురేందర్ రెడ్డి, ఉప్పునూతల లింగస్వామి, జంగం చంద్రశేఖర్, గురిజ మల్లేష్, మహిళలు పాల్గొన్నారు.

## 10న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/మునుగోడు :** ఈ నెల 10వ తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి గోపగాని ఉదయ్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామిలు పిలుపునిచ్చారు. స్థానిక మండల కేంద్రంలో వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఇంకా పూర్తిస్థాయిలో యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు అందించలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా పూర్తిగా విఫలమయ్యారని, తక్షణమే విద్యాశాఖ బాధ్యతలను మరొకరికి అప్పగించి విద్యావ్యవస్థను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు యాట శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు కిరణ్, పీఎన్ఎమ్ జిల్లా నాయకులు పగిళ్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట బిఆర్ఎస్ ఆందోళన

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** కన్నెపల్లి పంప్ హౌస్‌ను తక్షణమే ప్రారంభించి ఎండిపోతున్న ఆయకట్టుకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ శ్రేణులు రైతులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో కరువు ప్రమాదం పొంచి ఉందని, వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రతి ఏటా సకాలంలో నీరందించామని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం కేవలం రాజకీయ కక్ష్యసాధింపు చర్యల్లో భాగంగా కన్నెపల్లి పంప్‌హౌస్ పునరుద్ధరణను నిర్లక్ష్యం చేస్తూ కాళేశ్వరం జలాలను ఆపాలని కుట్ర పన్నుతోందని ఆరోపించారు. కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా నీటిని ఎత్తిపోయడానికి అన్ని అవకాశాలు ఉన్నప్పటికి కావాలనే కాలయాపన చేస్తూ రైతుల పొట్ట కొడుతున్నారని దుయ్యబట్టారు. తక్షణమే కన్నెపల్లి పంప్ హౌస్‌ను యుద్ధప్రాతిపదికన ప్రారంభించి ఆయకట్టుకు నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జీడి బిక్షం, ఉప్పల ఆనంద్, తూడి నర్సింహారావు, పెరుమాళ్ళ అన్నపూర్ణ, షేక్ భాషామియా, కక్కిరేణి నాగయ్య, కొణతం సత్యనారాయణ రెడ్డి, కోడి సైదులు, ఆకుల లవకుశ పాల్గొన్నారు.